ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 12 జనవరి , 2025 | పేజీలు :06

## రోడ్డు మధ్యలో ఫ్లెక్సీలు

✻ వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు
✻ పట్టించుకోని అధికారులు




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**అదొక నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం. వేలాది మంది నగరానికి వస్తూ పోతుంటారు. ముఖ్యంగా హైదరాబాద్ రోడ్డు కావటంతో నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. అనేక సార్లు ఫిర్యాదు చేసినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. బస్వగార్డెన్ నుంచి హనుమాన్ ఆలయంలో వంద ఫీట్ల రోడ్డు వైపు వెళ్లే ప్రయాణీకులకు ఈ ఫ్లెక్సీలు అటు నుంచి వచ్చే వాహనదారులు కనిపించక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలా రోడ్డు మధ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# రైతు భరోసాకు సర్వం సిద్ధం..!






**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :**నిర్మల్ జిల్లా వ్యాప్తంగా నాలుగు లక్షల పదివేలకు పైగా ఎకరాల భూమికి గత టీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు జమ చేయగా ఈ సారి సాగు చేసే భూములకు మాత్రమే రైతుబంధు వేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో లేఅవుట్ భూములు,సాగు కానీ భూములకు రైతుబంధు నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఆయా జిల్లాలకు కూడా మార్గదర్శకాలను విడుదల చేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.రెవెన్యూ శాఖ అధికారులు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చిన రిపోర్టు ప్రకారమే రైతుబంధు ప్రభుత్వం వేస్తుందని,సాగు భూములను గుర్తించి నివేదికను సిద్ధం చేసుకోవాల్సిందిగా ప్రభుత్వం జిల్లా యంత్రాంగాన్ని ఇప్పటికే ఆదేశించిన నేపథ్యంలో జిల్లా అధికారులు నిమగ్నమైనట్టు తెలుస్తుంది.సంక్రాంతి అయిన రెండు మూడు రోజులలో రైతు ఖాతాలలో రైతుబంధు జమ చేసే అవకాశాలు కూడా లేకపోలేదని,కానీ ఎవరికి రైతుబంధు వస్తుందో ఎవరికి రాదో అని రైతులలో కూడా భయం పట్టుకుందని చెప్పాలి.గత ప్రభుత్వ లెక్కల ప్రకారం దాదాపు జిల్లాలో మాత్రం నాలుగు లక్షల పదివేల ఎకరాల భూమిని సాగు చేస్తున్నట్లు,ఒక లక్ష 84 వేల మంది రైతులకు రైతుబంధు జమ చేసేది.ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు 15వేల రూపాయల రైతుబంధు జమ చేయాల్సింది కానీ ప్రభుత్వం నిర్ణయం వెనక్కి తీసుకొని 12000 రూపాయలు మాత్రమే రైతులకు జమ చేస్తామని చెప్పడంతో సమస్య ఓ కొలిక్కి వచ్చిందని చెప్పాలి కానీ ఇంకా ఏమైనా కొర్రీలు పెడుతుందా లేక నేరుగా సంక్రాంతి తర్వాత రైతు ఖాతాలో జమ చేస్తుందా అనేది అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఎందుకంటే వ్యవసాయ అధికారుల వద్ద పూర్తిస్థాయి సమాచారం లేకపోవడం,పొలం ఏది ఎంత సాగు చేస్తున్నారో..ఎది సాగు అవుతుందో లేదో పూర్తి లెక్కలు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు దగ్గర సరైన సమాచారం లేకపోవడం పట్ల రైతులకు కూడా నష్టం జరిగే అవకాశాలు కూడా లేకపోలేదు.ప్రభుత్వ నిర్ణయాల పట్ల రైతులలో వ్యతిరేకత వ్యక్తమవుతుంది.వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేయకపోవడంతో సమస్యలు తలెత్తే పరిస్థితి ఏర్పడుతుంది.ఏ రైతు ఎంత పంట సాగు చేస్తున్నారో లెక్కలు సరిగా తీయడం లేదనేది,రైతు ఏ పంట సాగు చేస్తున్నారు.ఏ పంట సాగు చేస్తలేరో పూర్తి లెక్కలు ఉన్నాయి లేవా అనేది కూడా అనుమానాలే.సంక్రాంతి అయితే తప్ప అధికారులు చేసిన సర్వేల ప్రకారం ఏది సరైనదో,ఏది కాదో అనేది తేలనుంది.ఇప్పటికే రుణమాఫీ సరిగా కాకపోవడం అధర్ కార్డులలో నెంబర్స్ తప్పులు వడడం రైతులకు తలనొప్పిగా మారాయి.ఇప్పటికే 35 శాతం రైతులకు రుణమాఫీ కాకపోవడం పట్ల వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణమని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ఇప్పటికైనా సక్రమంగా సాగు చేస్తున్న భూములను తీసి రైతులకు న్యాయం చేస్తారా లేక మళ్ళీ తప్పిదాలు చేస్తూ రైతులకు అన్యాయం చేస్తారో వేచి చూడాల్సిందే.

## కోడి పందాలు నిర్వహిస్తున్న చోటుపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

**ప్రజాపక్షం / కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ రేకుర్తి నందు శనివారం కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఈ ఘటనలో కొత్తపల్లి రేకుర్తి ఇందిరమ్మ కాలనీకి చెందిన సయ్యద్ బురాన్(54) ఒక మైనర్ బాలుడు పట్టుబడగా, వారితో పాటు పందెంలో పాల్గొన్న కోడి పుంజును ఐదు వందల రూ.లు స్వాదీనం చేసుకుని, కొత్తపల్లి పోలీసులకు అప్పగించామని కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ ఏసిపి గోపతి నరేందర్ ఒక ప్రకటనలోతెలిపారు. నిందితులపై కొత్తపల్లి పోలీస్ స్టేషన్ నందు సంబందిత సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేశామని కొత్తపల్లి ఎస్ఐ సాంబమూర్తి తెలిపారు.



## దివ్యాంగుల కుటుంబాలకు ప్రభుత్వం చేయూత

**ప్రజాపక్షం/గోదావరిఖని:**రాష్ట్రంలోనిఅన్ని వర్గాల ప్రజలతోపాటు దివ్యాంగుల కుటుంబాల కు ప్రభుత్వం చేయూతను అందిస్తున్నదని, ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వారికి అన్నివిధాల అండగా నిలుస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ అన్నారు. శనివారం గోదావరిఖనిలోని క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులకు రూ.19 లక్షల వ్యయంతో బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లు, చెవిటి మిషన్లను ఆయన అందజేశారు. దివ్యాంగులకు ఎలాంటి సమస్య ఏర్పడిన నేరుగా తనను కలిస్తే పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్‌కుమార్, డిడబ్ల్యుఒ వేణుగోపాల్‌రావు, సిడిపిఒ అలేఖ్య పటేల్, ఎఫ్ఆర్ఒ స్వర్ణలత, డిసి పోషణ్ అభియాన్ అనిల్‌కుమార్,డిసిపిఒకమలాకర్, సిఎ స్వప్న, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి



**ప్రజాపక్షం/అంతర్గాం :** వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు తగిన శ్రద్ధ చూపాలని, ఎప్పటికపుడూ వారిని పర్యవేక్షించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ అన్నారు. శనివారం అంతర్గాం మండల కేంద్రంలోనిపిహెచ్‌సివద్ద నూతన 108 అంబులెన్సు వాహనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా వాహనాన్ని నడిపారు. ఆస్పత్రి అవరణలో జరిపిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. ప్రజలందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి అన్నప్రసన్నకుమారి, మండల వైద్యాధికారి ఉదయ్‌కిరణ్, హెల్త్ సూపర్‌వైజర్ సురేష్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హన్మాన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామానికి చెందిన కస్తూరి బాపన్న (47) శనివారం ఉదయం ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మరణించారు. తంగూర్ గ్రామ శివారులో గల పొలానికి కాలువ ద్వారా నీరు చూసుటకు వెళ్లి, ఒడ్డు వెంబడి నడుచుకుంటూ వెళ్లుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి నరిగె తిరుపతి వ్యవసాయ బావిలో పడి ఈత రాకపోవడం వల్ల చనిపోయాడని మృతుని భార్య కస్తూరి లక్ష్మి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కుమారస్వామి తెలిపారు.

## బిజెపి అధ్యక్షుడిగా గాజుల మల్లేశం

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం బిజెపి అధ్యక్షునిగా గాజుల మల్లేశం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నియమించినట్లు పార్టీ ఎన్నికల అధికారి కాశం వెంటేశ్వర్లు తెలిపారు. బోట్ల ప్రసాద్, గాజుల మల్లేశం, బొబ్బిలి వెంకటస్వామి పోటీలో పాల్గోనగా అందరు కలిసి నిర్ణయం తీసుకొని గాజుల మల్లేశం ను ఎన్నుకోవడం జరిగింది. మల్లేశం మాట్లాడుతూ తాన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా పార్టీ నాయకులకు, కేంద్రహోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి, మండలంలోని స్థానికులకు ధన్యవాదాలు తెలిపారు.

## టీకాలపై ఆరా



**ప్రజాపక్షం/ గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రాపల్లి గ్రామాన్ని శనివారం జిల్లా ఉప వైద్యాధికారి ఎన్ శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించారు. గ్రామంలో రొటీన్ వ్యాధి నిరోధక టీకాలు ఇమ్యునైజేషన్ గురించి ఆరోగ్య కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. రొటీన్ ఇమ్యునైజేషన్ అంటే వ్యాధికి గురయ్యే ముందు సకాలంలో టీకాలు వేయడం ద్వారా శక్తివంతమైన రోగనిరోధకత సాధించవచ్చు. అనంతరం గర్భిణీ స్త్రీల డెలివరీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. బిపి, షుగర్, టీబి నమోదు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీధర్, మండలం వైద్యాధికారి శ్రీకాంత్, హెల్త్ సూపర్వైజర్ ఎన్ నరేందర్, ఆరోగ్య కార్యకర్తలు టి దేవేదరమ్మ, పుష్పలత, సుజాత, లావణ్య పాల్గొన్నారు.

## 'ఎల్లంపల్లి' ఎత్తిపోతలను త్వరలో ప్రారంభిస్తాం

**ప్రజాపక్షం/అంతర్గాం:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మూర్మూర్ సమీపాన నిర్మించిన రామగుండంఎల్లంపల్లి ఎత్తిపోతల పథకాన్ని త్వరలో ప్రారంభించి అంతర్గాం, పాలకుర్తి మండలాల్లోని సాగు భూములకు నీరు అందిస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ అన్నారు. శనివారం మండలంలోని బ్రహ్మణపల్లి రైతు వేదికలో 288 మంది కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ లబ్ధిదారులకు రూ.18 లక్షల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు తూము రవీందర్ పటేల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంద్రు హన్మాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంగవల్లులతో సంక్రాంతి సంబరాలు




కాకతీయలో..

**ప్రజాపక్షం/మంథని:**సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మంథనిపట్టణంలోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతిసంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాల ఆవరణలో బోగి మంటలు ఏర్పాటు చేశారు. అదే విధంగా సంక్రాంతి పొంగలినితయారు చేసి అందరికి పంపిణీ చేశారు. అలాగే ముగ్గుల పోటీలునిర్వహించగా పోషకులు, విద్యార్థులు పాల్గొని రంగు రంగుల ముగ్గులువేశారు. విజేతలకు మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్‌రెడ్డి బహుమతులు అందజేశారు. కోమలత,శ్రావణి ప్రథమ,రమాదేవి,శ్వేత ద్వితీయ, బాగ్యలక్ష్మి, మౌనికలు తృతీయ బహుమతులను అందుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్య,కౌన్సిలర్ వీకే రవి, పాఠశాల డైరెక్టర్‌లు రవికిరణ్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, స్రవంతి, పావనిరెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మండలంలోని రాఘవపేట గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌లు పాల్గొన్నారు.బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి ని శనివారం కరీంనగర్ జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి ప్రతిమ, రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ ఖీమ్య నాయక్, తెలంగాణ లోకాయుక్త జస్టిస్ చింతపెల్లి రాములు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు అధికారులు స్వాగతం పలికి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. పర్యవేక్షకులు చంద్రశేఖర్, ఆలయ ఇన్స్‌ఫెక్టార్ రాములు, మల్యాల తహసీల్దార్ మునీంధర్, లోకాయుక్త అధికారులతో పాటుగా స్థానిక సీఐ నీలం రవి, ఆలయ ఇన్స్‌ఫెక్టార్ చెక్కిళ్ల అశోక్, ఏఎస్ఐ శ్రీనివాస్ ఉన్నారు.

**ప్రజాపక్షం / ధర్మపురి :**ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానంలో ఈ నెల 10న నిర్వహించిన ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని, దీనికి అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు, దాతలు, పట్టణ వాసులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఉత్సవం విజయవంతం అయిందని ఆలయ కార్యనిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్‌లు భక్తులకు ఏర్పాట్లు చేయించారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అలాగే డిఎస్పీ రఘుచందర్, స్థానిక సిఐ రాం నర్సింహ రెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సత్తెమ్మకు, కమిషనర్ కే. శ్రీనివాస్‌కు, మెడికల్ హెల్త్ శాఖ ట్రాన్స్‌కో అధికారులకు ఈవో కృతజ్ఞతలు తెలిపారు.



**కరీంనగర్ ప్రతినిధి :** నగరంలోని కోతిరాంపూర్ లో గల అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలుచాలా ఘనంగా జరిగాయి. ముందుగా పాఠశాల డైరెక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ శ్రీమతి సిహెచ్ పల్లవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాలి పటాలు ఎగురవేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు సంక్రాంతి విశిష్టతను తెలియజేశారు. ప్రిన్సిపాల్ శ్రీమతి సిహెచ్ పల్లవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రులుకార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



**రామడుగు :** మండల కేంద్రంలోని శ్రీ అష్టసఖి వేణుగోపాల స్వామి దేవాలయంలో శనివారం గోదారంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవంను షానగర్ గ్రామానికి చెందిన చిరుత రామచంద్రం సంధ్య దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపించారు.

**ప్రజాపక్షం/రామకృష్ణాపూర్ :** తవక్కల్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తవక్కల్ విద్యా



సంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్, అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్, పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.ట్రస్మా రాష్ట్ర, జిల్లా నాయకులు క్యాథనపల్లి మున్సిపల్ చైర్మన్ జంగం కల, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, నాయకులు గాండ్ల సమ్మయ, పార్వతి విజయ పుష్ప, కల్పన పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు రంగవల్లి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ సారంగరావు మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించే ఉద్దేశ్యంతో రంగవల్లి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. అన్ని తరగతుల విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా వివిధ రకాలైన ముగ్గులు వేసి చూపరులను అలరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మహిళ మెడలో నుండి బంగారు గొలుసు చోరీ

**ప్రజాపక్షం/ ధర్మపురి :** చైన్ విక్రయిస్తామని ముఖానికి మాస్కును ధరించి ఒంటరిగా ఉన్న ఓ మహిళ మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసును లాక్కెళ్లిన సంఘటన ధర్మపురిలో పట్టపగలు చోటు చేసుకుంది. పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మపురిలోని గోదావరికి వెళ్లే మెయిన్ రోడ్డులోని ఇంట్లో గుర్తు తెలియని ఓ మాయలేడి ముఖానికి మాస్కు ధరించి తన భర్తతో వచ్చి మహిళ ఇంట్లో చొరబడింది. చైన్ కావాలా అంటూ మహిళను అడగ్గా నాకు చైన్ వద్దు వెళ్లిపోమ్మని చెప్పింది. మాయలేడి అంతటితో ఆగకుండా తన వద్ద నున్న కత్తి చూపించి చంపుతానని బెదిరించి మహిళ మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కొని తన భర్త బైక్‌పై పరారైంది. వెంటనే మహిళ లబోదిబోమంటూ బయటకు వచ్చి కేకలు వేసింది. అప్పటికే ఆ మాయ లేడి పరారైంది. పట్టపగలు మెయిన్ రోడ్డుపై ఈ ఘాతుకానికి పాల్పడడం ధర్మపురిలో భయాందోళనను కలిగిస్తుంది. ఎస్సై ఉదయ్ కుమార్ తన సిబ్బందితో చేరుకుని జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిసి పుటేజిలను పరిశీలించారు. పోలీసులు మాయలేడి ఆచూకీ కోసం ధర్మపురిలో పలు వీధుల్లో గాలింపు చర్యలు చేపట్టారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పోచంపేటలోని మాజీ సర్పంచ్ దుబ్బయ్య సోదరీ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు. అనంతరం పెంబట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లింగన్న శనివారం మరణించాడు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. తాజా మాజీ ఎంపిపి కోలా జమున శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ గురునాథం, మల్లారెడ్డి, తాజా మాజీ సర్పంచులు బొద్దుపల్లి రాజన్న, ఆకుల జమున రాజిరెడ్డి, పల్లికొండ రమేష్, సీనియర్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## పలు కుటుంబాలకు జువ్వాడి కృష్ణారావు పరామర్శ

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మండలంలోని రాఘవపేట చిట్టాపూర్ గుండంపల్లి గ్రామాలలో ఇటీవలే మరణించిన పలు బాధిత కుటుంబాల సభ్యులను టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. మూడు గ్రామాలలో ఇటీవలే మరణించిన రాజన్న మల్కవ్వ, సత్తెమ్మ రెడ్డి, గొర్రె రాజం ల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈయన వెంట కాంగ్రెస్‌నాయకులు అంతడపుల నర్సయ్య, బుచ్చిరెడ్డి, శివప్రసాద్, రమేష్, రాము,లక్ష్మా రెడ్డి దశరథ తదితరులు ఉన్నారు.

## హైమాస్ లైట్ ప్రారంభించిన బోగ శ్రావణి

**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ ఎస్టీ కాలనీ అలాగే కందన కుంట గ్రామంలో పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఎంపీ నిధుల ద్వారా మంజూరైన హైమాస్ లైట్లను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ బోగ శ్రావణి ప్రారంభించారు. బీర్‌పూర్ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య , మండల ఇంచార్జ్ పాత రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మణ్, ఘర్షకుర్తి రమేష్, ఓగుల అజయ్, బండారి రవి,గంగారాజం, రాజన్న, స్వామి, కటికరెడ్డి, నర్సయ్య, సతీష్, మెరుగు గంగాధర్ , సతీష్ స్థానిక గ్రామ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు

## కటుకం గణేష్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త ప్రాణదాత కటుకం గణేష్‌కు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన సందర్భంగా కోరుట్ల సరస్వతి శిశుమందిర్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా అవార్డు గ్రహీత, ప్రాణదాత కటుకం గణేష్‌కు కోరుట్ల ఎంఎల్ఏ డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సన్మానం చేశారు. పలువురు మాట్లాడుతూ కోరుట్ల ప్రాంతంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి నేటికి 17 సంవత్సరాలలో 4250 మంది మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ అభినందనీయమన్నారు. ఎంఎల్ఏ డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, న్యాయవాది బొడ్ల శ్రీనివాస్, హరిస్మరణరెడ్డి, డాక్టర్ వేముల రవికిరణ్, నీలి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ పాల్గొన్నారు

# 169 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/ హుజురాబాద్ :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం, పట్టణానికి చెందిన 169 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిడివో కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తరుపున ఆరు గ్యారంటీల గురించి ప్రశ్నిస్తుంటే, తనపై కేసులు వేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా సియం రేవంత్ రెడ్డి తెలంగాణ పరువు తీస్తున్నాడని అన్నారు. గెలవకముందు ఓడ మల్లన్న, గెలిచిన తరువాత బోడ మల్లన్నగా మారిపోయాడని ఎద్దేవా చేశారు. హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ మాజీ జెడ్పిటిసి బక్కారెడ్డి, హుజురాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, మాజీ ఎంపిపి రాణి సురేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి బండి రమేష్, హుజురాబాద్ పట్టణ కౌన్సిలర్లు రమాదేవి, సుశీల, తిరుమల్, అపరాజ ముత్యం రాజు, రమేష్, కిషన్ తదితరులు ఉన్నారు.



## దుప్పట్లు అందజేత

**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్ :** మండలంలోని కమ్మర్గాం గ్రామానికి చెందిన వృద్ధులకు చలి దుప్పట్లను అటవీ శాఖ అధికారులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో చలి దుప్పట్లను పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఒ జగన్మోహన్, ఎఫ్‌బిఒ విజయ లక్ష్మి , మాజీ సర్పంచ్ మధునయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఓబన్న జయంతి



**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండలంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు అని, నల్లమల్ల ప్రాంతాల్లో బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ దౌర్జన్యాలను ఎదుర్కొని తమ జాతులను కాపాడుకున్నారని తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు గుర్రం మోహన్ రెడ్డి, సంఘ అధ్యక్షులు బొంతల లక్ష్మ ణ్, ఉపాధ్యాయులు కుంట మహేష్, బొంతల రాజు, సెక్రటరీ బాల కృష్ణ, సంఘ నాయకులు కిషోర్, గంగరాజం, ఎల్లయ్య, ప్రకాష్, రమేష్, చిన్నులు, శ్రీను,వెంకటేష్, రాజు, చంద్రమౌళి, రాజేందర్ పాల్గొన్నారు.

## నేడు స్లేట్ హైస్కూల్‌లో ముగ్గుల పోటీలు



**ప్రజాపక్షం/జన్నారం :** సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 12వ తేదీన పొనకల్ పట్టణంలోని స్లేట్ హైస్కూల్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ తెలిపారు. భారతదేశం అంటేనే సంస్కృతి సాంప్రదాయలకు నిలయమని తెలియజేశారు. సంక్రాంతి సాంప్రదాయాలలో ఒకటైన ముగ్గుల పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. గెలిచిన వారికి బహుమతులు అందజేస్తామని భూమేష్ తెలిపారు.

## సైకాలజిస్టు ఉండాలి

**ప్రజాపక్షం/ కరీంనగర్ ప్రతినిధి :** సైకాలజిస్టుల సేవలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అదినేత వి. నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని ఆల్ఫోర్స్ ట్రైనీ టాబ్స్‌లో టిపిఏ రాష్ట్ర శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన డైరీలు క్యాలెండర్‌లను ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యాసంస్థకు సైకాలజిస్టు అవసరం ఉందని అన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి



**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి ఏరియా కాసిపేట 2గనిని మందమర్రి ఏరియా వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరి దాగం మల్లేష్, బ్రాంచ్ ఉపాధ్యాక్షులు బియ్యాల వెంకటస్వామి శనివారం సందర్శించారు. కార్మికులను కలిసి గనిలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులు అల్పాహారం సేవించే క్యాంటిన్‌ను పరిశీలించారు. ఎఐటియూసి యూనియన్ క్యాలెండర్‌ను కార్మికుల సమక్షంలో విడుదల చేశారు. అనంతరం గని మేనేజర్ జి. లక్ష్మి నారాయణను కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉత్పత్తిలో రక్షణకు ప్రధానమైన నాణ్యమైన బూట్లు, హ్యాండ్ గ్లౌజులు, డబుల్ స్టాప్ రేకులు రావడం లేదని బ్యాంక్ హెడ్ పైన ట్రాక్ మరమ్మత్తులు, స్కావెంజర్, రెస్ట్ హౌస్, ఫ్యాన్ హౌస్ పలు సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరి గొల్ల శ్రీనివాస్, బొద్దున వెంకటేష్, కొండపల్లి నర్సయ్య, సుభాష్, చంద్రబోస్, కేతన్ జాహిద్, నీలయ్య, దేవులపల్లి, అంజాద్ ఖాన్, లింగమూర్తి, వేణుగోపాల్, సాగర్, రమేష్, అశోక్, గంపశీను, రత్నం నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## జెఎసి చైర్మన్ మారం జగదీశ్వర్‌కు సన్మానం



**ప్రజాపక్షం / కరీంనగర్ ప్రతినిధి :** స్థానిక టిఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ మారం జగదీశ్వర్‌ను టిజివో సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళిచరణ్ గౌడ్ కార్యదర్శి డాక్టర్ అరవింద రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా టిజివోల రాష్ట్ర సంఘం ముద్రించిన 2025 డైరీ, జిల్లా క్యాలెండర్‌ను మారం జగదీశ్వర్‌కు, కరీంనగర్ అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డిక అందజేశారు. ఈ కార్యక్రమంలో టిజివోల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సమరసేన్ టిజివోలు సంఘం కరీంనగర్ జిల్లా నాయకులు లక్ష్మి నరసింహా రావు, రాంమోహన్, టిఎన్జీవోల కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మేందర్ సింగ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి, కోశాదికారి ముప్పిడి కిరణ్ కుమార్ టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి



### ఆర్‌టిసి అధికారులతో టౌన్ ఎసిపి వెంకటస్వామి

**ప్రజాపక్షం / కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ టౌన్ ఏసిపి వెంకట స్వామి శనివారం స్థానిక బస్టాండ్‌ను పరిశీలించారు. అనంతరం ఆర్‌టిసి అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ రద్దీ ఎక్కువగా ఉండనున్నందున పిక్ పాకెటింగ్, చైన్ స్నాచింగ్‌లతో పాటు ఎటువంటి ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. అదనంగా సిబ్బందిని సైతం కేటాయించామని టౌన్ ఏసిపి తెలిపారు. బస్టాండ్ నందు ఏర్పాటు చేయబడిన సిసి కెమెరాలు పనిచేసేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి డిప్యూటీ రీజినల్ మేనేజర్ భూపతి రెడ్డి, డిపో వన్ మేనేజర్ విజయమాధురి, ఆర్‌టిసి అసిస్టెంట్ ట్రాఫిక్ మనేజర్ సురేష్,కార్గో ఇంచార్జీ రామారావు, వన్ టౌన్ ఎస్ఐ భాస్కర్ రెడ్డి, ఇతర అధికారులు సిబ్బంది ఉన్నారు.

## చైనా మాంజాను అమ్మొద్దు



**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్:**ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను దుకాణదారులు అమ్మరాదని అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కొమురయ్య హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చైనా మాంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందని, అదే విధంగా నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయన్నారు. చైనా మాంజాను ఎవరైనా అమ్మినా, రవాణా చేసినా సమాచారం అందించాలని కోరారు. పోలీసు సిబ్బంది ఉన్నారు.

## సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



**ప్రజాపక్షం/గంగాధర :** గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో వస్త్రోత్పత్తి వ్యాపారుల సంఘం అలాగేపవర్‌లూం కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం చేనేత, పవర్‌లూం కార్మికులు, అనుబంధ కార్మికుల సంక్షేమం కోసం చేనేత అభయ హస్తం కింద రూ.లు 168 కోట్లు కేటాయించడం, నేతన్న పొదుపు, నేతన్న భద్రతా పథకం, నేతన్న భరోసా పథకాలను అమలు చేయడాన్ని హర్షిస్తూ ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వస్త్రోత్పత్తి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు అలువాల విఠోభా, ప్రధాన కార్యదర్శి అన్నల్‌దాస్ శ్రీనివాస్, ఉపాధ్యాక్షుడు చిందం సత్యనారాయణ, గ్రామ పద్మశాలీ సంఘం కోశాధికారి చిందం శేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండా రాజేశం, మాజీ ఎంపిటిసి చిప్ప లావణ్య చక్రపాణి, కార్మిక సంఘం అధ్యక్షుడు గడ్డం నారాయణ తదితరులు ఉన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా పంజాల ప్రశాంత్

**ప్రజాపక్షం / గంగాధర :** గంగాధర మండలం భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా పంజాల ప్రశాంత్ ఎన్నికైనట్లు శనివారం కరీంనగర్ జిల్లా బిజెపి తెలిపారు. నూతనంగా ఎన్నికైన అద్యక్షులు పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షులుగా నియమించడం పట్ల భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రావణ్ కుమార్, జిల్లా కోశాధికారి వైద రామానుజన్, మాజీ మండల అధ్యక్షులు కోల అశోక్, జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు దూలం కళ్యాణ్,బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రామ వార్డు సభల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు

## అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఈనెల 21 నుండి 24 వరకు పంచాయతీల పరిధిలో గ్రామసభలను మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను పక్కాగా ర్వహించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్నిపురస్కరించుకుని ఈనెల 26 నుండి పై పథకాలకు అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో, చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ శనివారం జూమ్ మీటింగ్ ద్వారా దిశానిర్ధేశం చేశారు. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకుని ప్రతియేటా ఎకరానికి రూ.12 వేల చొప్పున నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేయనుందని తెలిపారు. సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సాలీనా 12 వేలు అందించేందుకు ఉద్దేశించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. 202324 లో కనీసం 20 రోజుల పాటు ఉపాధిహామీ పనులు చేసిన వ్యవసాయ కూలీ కుటుంబాలు ఆత్మీయ భరోసా పథకానికి అర్హులని కలెక్టర్ సూచించారు. గ్రామసభల నిర్వహణకు కనీసం రెండు రోజుల ముందే సంబంధిత గ్రామాలు, వార్డు ప్రజలకు ముందస్తుగా సమాచారం తెలియజేయాలన్నారు. ఎలాంటి ఒడిదుడుకలకు తావు లేకుండా గ్రామసభలు సాఫీగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డిఆర్‌డిఒసాయగౌడ్, ఇన్‌చార్జి డిపిఒ శ్రీనివాస్, ఆర్‌డిఒలు మున్సిపల్ కమీసనర్లు, ఎంపిడిఒ, తహసీల్దార్లు, ఎపిఒలు పాల్గొన్నారు.

## నూతన బిజెపి మండల అధ్యక్షుడిగా సాయన్న

**ప్రజాపక్షం/లోకేశ్వరం:**భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నికైన వట్టొలి గ్రామ మాజీ సర్పంచ్ బోడికే సాయన్నఈసందర్భంగామాట్లాడుతూనూతన బిజెపిఅధ్యక్షుడిగా ఎన్నుకోవడంతో ఎమ్మెల్యే రామారావు పటేల్,మండల బిజెపి నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.బిజెపికార్యక్రమాల్లోనావంతుపాత్ర పోషించి అభివృద్ధికి తోడ్పడుతానని తెలియజేశారు అట్లాగే బిజెపి పార్టీనీ అంచలంచలుగా ముందుకు తీసుకెళ్తానని, అలాగే లోకేశ్వరం మండల బిజెపి నాయకులు నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలియజేశారు.

## వైభవంగా ఉర్సు ఉత్సవాలు




**ప్రజాపక్షం/బోధన్:**తెలంగాణ రాష్ట్రంలోని అతి పెద్ద పుణ్య క్షేత్రాలలో ఒక పుణ్యక్షేత్రమైన నిజామాబాద్ జిల్లా వర్ని మండలం జలాల్పూర్ గ్రామంలోని బడాపహాడ్ ఉర్సు ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జలాల్పూర్ గ్రామంలో కవ్వాలి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హజ్రత్ సయ్యద్ షాదుల్లా హుస్సేనీ బాబా దర్గాకు అందించాల్సిన సందల్ నైవేద్యాన్ని తలపై ఎత్తుకొని కార్య నిర్వహకులకు అందించారు. నిర్వహకులు ఒంటే, గుర్రంపై నైవేద్యాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి దర్గాకు సమర్పిస్తారు. పకీర్ల విన్యాసం పలువురిని ఆకట్టుకున్నాయి. సోమవారం వరకు ఉర్సు ఉత్సవాలు జరగనున్నాయి. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు భక్తులకు అన్న ప్రసాదం సాయంకాలం కవ్వాలి సాంస్కృతిక కార్యక్రమం నిర్వహిస్తారు. వర్ని మండలంలోని బడా పహాడ్ ఉర్సు ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రంతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా భక్తులు బడాపహాడ్ దర్గాకు చేరుకొని వారి మొక్కులను తీర్చుకుంటారు.

## కలెక్టరేట్‌లో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**శనివారం కలెక్టరేట్ లో నీ సమావేశ మందిరంలో వడ్డే ఓబన్న జ యంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలను వేసి అంజలి ఘటించారు.వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సంపంగి ప్రభాకర్ మాట్లాడుతూ పీడిత వర్గాల హక్కుల కొరకు పోరాడిన గొప్ప వ్యక్తి అని తెలిపా రు.వడ్డెర జాతి వారు ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్నప్పుడు రేనాటి పాలెగాళ్లకు ,కంపెనీ పాలెగాళ్లకు చెల్లించే జీతభత్యాలు వి షయంలో మొదలైన సంఘర్షణ సాయుధ పో రాటంగా మారుటలో ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు.ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటానికి వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షుడిగా వ్యవహరించారన్నారు.ఇటువంటి పోరాట యోధుల జయంతిని అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు.ఇటువంటి వ్యక్తుల జయంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా నేటి తరాలకు వారి పోరాట గాథల్ని తెలిపిన వారిమవుతామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్ సహాయ వెనుకబడిన తరగతుల అధికారి సత్యనారాయణ రెడ్డి,కార్యాలయ పర్యవేక్షకులు ఖాలిక్,ఇతర అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాహితీ వేత్తకు వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం..



**ప్రజాపక్షం/ఖానాపూర్:** స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని వివిధ రంగాలలో కృషి చేసిన సేవలకు వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం ప్రధానోత్సవం. 2025 సంవత్సరంలో ఖానాపూర్ పట్టణానికి చెందిన పండితులు చక్రపాణి నరసింహమూర్తికి జ్యోతిష్య సాహిత్య రంగంలో కృషి చేసినందుకు స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారంతో ప్రశంస పత్రాన్ని అందజేశారు.చక్రపాణి నరసింహామూర్తి ఉన్నత విద్యను అభ్యసించిన వైదిక వృత్తిలో వుంటూనే సాహిత్యం లో వచన పద్య రచనలు,జ్యోతిష్య శాస్త్రంలోని అనేక విషయాలను తెలియజేసినందుకు గాను ఈ పురస్కారం ఇవ్వడం జరిగింది.అని తెలియజేశారు.నరసింహమూర్తికి ఈ పురస్కారం రావడంతో పట్టణ ప్రజలు,ఆత్మీయులు అభినందనలు తెలియజేశారు.

## సిఎంఆర్‌ఎఫ్‌చెక్కు అందజేత



**ప్రజాపక్షం/నందిపేట్:**నందిపేట్ మండలంలోని కౌల్పూర్ గ్రామంలో అనారోగ్యంతో బా ధపడుతున్న మాలావత్ కిరణ్‌కి రూ. 26 వేలు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంద మహిపాల్ అందజేశారు. కార్యక్రమంలో నా యకులు గాదరి నవీన్, జితేందర్, యోహాన్, రఘు, మొగులన్న, చిన్న తిరుపతి, సిహెచ్ రాజన్న, సిద్ధు, సంతోష్, చిన్న గంగారాం, లక్ష్మణ్, సాయన్న, నారాయణ, రాజేందర్, కిషన్, సాయన్న, గంగారాం, నల్లన, నందిపేట్‌చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



**ప్రజాపక్షం/ఆర్మూర్:** మండలంలోని కోమన్‌పల్లి గ్రామం లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని పురస్కరించుకొ ని శనివారం సిఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి వి క్రమార్క, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్ రెడ్డి చి త్రపటాలకు జిల్లా గ్రంథాలయ సంస్త మాజీ ఛైర్మన్ మారా చంద్రమోహన్ రెడ్డి, ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి సమక్షంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు శ నివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మారా చ ంద్రమోహన్ మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కుటుంబాలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథ కం ద్వారా ఏడాదికి 12 వేల నగదు ఆర్థిక సహాయం అంది ంచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణ యం చారిత్రాత్మకమని ఆయన కొనియాడారు. భారత రా జ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26 నాటికి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా అదే రోజు రైతుల ఖాతాల్లో రైతు బరోసా నిధులు జమ చేయనున్నట్టు తెలిపా రు. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం దేవంలోఎక్కడా లేనివిధంగా ని రుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆర్తికంగా ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ. 12 వేలు నగదు ఆర్తిక సహాయం అందజేయనుందన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్ గౌడ్, రాజేశ్వర్, ఆర్మూర్ మండల బిసి సెల్ అధ్యక్షుడు కటికె శ్రీనివాస్, దాసరి శ్రీకాంత్, బద్దం రాజు, లవన్ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలలో అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు శనివారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కేరళలోని అయ్యప్ప ఆలయాన్ని సందర్శించి అయ్యప్ప స్వామివారిని దర్శించుకున్నారు. సందర్భంగా స్వామివారి సన్నదానంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావును శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## చైనా మాంజా వాడితే ఐదేళ్ళ జైలు

**ప్రజాపక్షం/ఆర్మూర్:**సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలు పెద్దలు గాలిపటాలు ఎగురవేసే వారు తగిన జాగ్రత్తలు తీసుకవోవాలని సూచించారు. చైనా మాంజా వాడొద్దని వాడిన వారికి ఐదేళ్ళు జైలుశిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని వారు తెలిపారు. మాం జా ను నిలువ చేసినా, అమ్మిన అమ్మడానికి ప్రో త్సహించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు త ప్పవని వారు హెచ్చరించారు. చైనా మా ం జాతో ప్రజలతో పాటు పక్షులు జంతువుల కుప్రమాదంపొంచిఉందనివారుపేర్కొన్నా రు.

## గ్రామీణ క్రీడలు ఐక్యతకు దోహదం

**ప్రజాపక్షం/మామడ:**నిర్మల్ జిల్లా మామడ మండలంలోని కొరటికల్ గ్రామంలో గ్రామీణ క్రీడా పోటీలు గత కొన్ని సంవత్సరాల నుండి కొనసాగడం ఆనవాయితీగా వస్తుంది.క్రికెట్,వాలీబాల్,పోటీలు కొరటికల్ ,లింగంపల్లి గ్రామాల మధ్య జరుగుతాయని నిర్వాహకులు పాట్కూరి మహిపాల్ రెడ్డి తెలిపారు.వీటిని మాజీ సర్పంచ్ పాట్కూరి భోజవ్వ బాపురెడ్డి శనివారం ప్రాంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కాటే నారాయణ రెడ్డి స్టేడియం లో 11 తేదీ నుండి 14 వరకు జరుగుతాయని,గ్రామీణ క్రీడలు ఐక్యతకు దోహద పడతాయని,అలాగే మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల సీనియర్ నాయకుడు బాపురెడ్డి,పిఎసియస్ డైరెక్టర్ చిన్నరెడ్డి,బోరిగాం శ్రీకాంత్ రాజు,మోతె రాజేశ్వర్‌పాల్గొన్నారు

## జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన సన్‌వే విద్యార్థులు




**ప్రజాపక్షం/బాన్సువాడ:**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రోబెల్స్ హైస్కూల్‌లో విశ్వం ఎడ్యుటెక్ ఆద్వర్యంలో నిర్వహించిన శనివారం అబాకాస్ జిల్లా స్థాయి పోటీల్లో బీర్కూర్ మండల కేంద్రంలోని సన్‌వే పాఠశాల విద్యార్తులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన జూనియర్ లెవెల్ కేటగిరి 3 లో లక్షణ విద్యార్థికి మొదటి బహుమతి అందజేశారు. కేటగిరి 4లో యశ్వంత్, కేటగిరి ఐదులో శరణ్య ప్రథమ బ హుమతి అందుకోవడంతో పాఠశాల ప్రిన్సిపాల్ నాగ పరమేశ్వరరావు, కరస్పాండెంట్ శేఖర్ యాదవ్ విద్యార్థులను అభినందించా రు.

## ఊరు వెళుతున్నారా జాగ్రత్త

**ప్రజాపక్షం/ఆర్మూర్:**సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ఊళ్ళకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్మూర్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్ళేవారు స్థానిక పోలీసు స్టేషన్‌లో సమాచారం అందించాలని, వస్తువులు, బంగారం వెండితోపాటు నగదు ఇంట్లో ఉంచొద్దని వారు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరి స్తే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌లో సమాచారం అందించాలన్నా రు. అనుమానితుల సమాచారం పోలీసులకు అందజేస్తే దొంగతనాల నివారణకు సహకరించిన వారు అవుతారని వారు పేర్కొన్నా రు.

# రోడ్డుకి ఇరువైపుల మట్టితో నిండిన రోడ్డుతో సమస్యలు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**మండలంలో జులాబ్ కాంప్లెక్స్ నిర్మించాలని ఎల్లారెడ్డిపేట వాస్తవ్యులు పేర్కొంటున్నారు.సోమవారం,శుక్రవారం వారసంత నిర్వహణ ఉంటుంది,గ్రామపంచాయితికి తైబజార్ వసూల్ చేస్తుంటారు కాని మహిళలకు ముత్రశాలలు నిర్మించాలని చాల ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని ప్రజా సమస్యలు పట్టించుకున్న అధికారులు గాని,ప్రముఖ రాజకీయ నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదు.గతంలో పని చేసిన ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదు.మరి ఇప్పటి ప్రజాప్రభుత్వమైన పట్టించుకుని సమస్యల వలయంలో ఉన్న ఎల్లారెడ్డిపేట సమస్యలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.కోడ్డుకు ఇరువైపుల మట్టితో నిండినందరి ద్విచక్రవాహనాలు వెళితే దుమ్ము సమస్యలు,కోతుల బెడదతో కరెంట్ వైర్లపై దూకడంతో ఇబ్బందులుతలెత్తిహైఓల్టేజి వస్తుంది.సెస్ అధికారులు కూడ పట్టించుకోవటం లేదని ఇంట్లో టీవీలు,రిఫ్రిజిరేటర్లు,కంప్యూటర్ సిపియు కాలి బుడిదవుతున్నాయి, అంతేకాకుండా కీర్తి శేషులు నేవూరి వెంకటరెడ్డిబాపు విగ్రహం పెడతామని హామీలు గుప్పించడమే కాని ఇప్పటివరకు ఆయన ఎల్లారెడ్డిపేటకు చేసిన సేవలు మరచిపోలేని గురుతులుగానే మిగిలాయి .రోడ్డు శుభ్రం అన్న చందంగానే ఉన్నాయి గాని గ్రామంలోని పారిశుద్ధ్య సమస్యలు,గుంతలు గల రోడ్డు అలానే మిగిలాయి.రహదారి వెంటగాకుండా ఊరు వెలుపల సమస్యలను పట్టించుకుని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దటానికి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని అంటున్నారు.గిద్దచెరువు సుందరీకరణ చేస్తామని ఇప్పటి వరకు చేయలేదని మండిపడుతున్నా రు. అంతా లోపభూఇష్టంగా ఉందంటున్నారు.గిద్ద చెరువును మిని ట్యాంక్ బండ్‌లా చేస్తామని చెప్పి చేయలేదని,చెత్తచెదారంతో చెరువు అందవిహీనంగా తయారైందని అంటున్నారు.వాకింగ్‌కు వెళ్ళడానికి కూడ అనుకూల స్థలం లేదని వాపోతున్నారు,వారసంతకు వచ్చే చిన్నచిన్న వ్యాపారస్థులు ఇబ్బందుల తీర్చడానికి మహిళల కోసం ముత్రశాలలు,జులాబ్ కాంప్లెక్స్ ,పార్కింగ్ స్థలంలో ఓపెన్‌జిమ్ లాంటివి పెట్టడం వలన భౌతికంగా బాగుంటాయని అనుకుంటున్నారు.పల్లె ప్రకృతిలో ఓపెన్ జిం పరికరాలు పూర్తిగా చెడిపోయాయని కనీసం మరమ్మత్తు చేసినా నాధుడే కరువయ్యారని మండిపడుతున్నారు.డ్రైనేజి సమస్యలు,కొత్తగా ఇండ్లు నిర్మించుకునే వారికి మీసేవలో చాలన్ కట్టి పర్మిషన్ తీసుకునే విధంగా వెసలుబాటు ఇస్తే అవినీతికి కొంత అడ్డుకట్ట వేయవచ్చునని గుసగుసలు పెడుతున్నారు.ఏదిఏమైన కొత్తగా స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామాభివృద్ధి చేసేవారికే పట్టం కడతామని ఎదురుచూస్తున్నారు.

# పేదింటి బిడ్డలకు ఆసరాగా పథకాలు



**ప్రజాపక్షం/కోటగిరి:**పేదింటి ఆడ బిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు ఆసరాగా నిలుస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం పొతంగల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 62మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఛైర్మన్ కాసుల బాల్‌రాజ్,ఎఎంసిఛైర్మన్ హనుమంతు, తహసీల్దార్ , స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్లతో జాగ్రత్త

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలో సంక్రాంతి పండుగ వచ్చిందంటే యువతీ యువకులకు పతంగుల పండుగ చాలా ముచ్చటగా ఉంటుంది. అందులో భాగంగానే మోర్తాడ్ మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు యువతీ, యువకులు పతంగులను ఎగురవేసే సమయంలో విద్యుత్ లైన్లను చూసి ఎగురవేయాలని విద్యుత్ అధికారులు సూచిస్తున్నారు. గ్రామాల్లో విద్యుత్ లైన్లు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే అతి జాగ్రత్తగా పతంగులు ఎగుర వేసుకోవాలని కోరారు. పతంగులు ఎగుర వేసిన సమయంలో పతంగుల మాంజా విద్యుత్ లైనులకు తగలకుండా జాగ్రత్త పడాలని కొన్ని సమయాలలో కొన్ని కొన్ని మంజాలు విద్యుత్ వైర్లకు తట్టుకొని వైర్లు తెగిపడే అవకాశం ఉంటుందని, దీంతో ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని కావున పతంగులు ఎగుర వేసేవారు విద్యుత్వాలను చూసుకొని పతంగులు ఎదురు వేస్తే బాగుంటుందని విద్యుత్ అధికారులు సూచిస్తున్నారు.

# వడ్డే ఓబన్న పోరాటం విరోచితం..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మండలంలోని సాయిబాబా కమాన్ వద్ద వడ్డె ఓబన్న 218 జయంతి వేడుకలు ఘనంగా జరపారు.శనివారం వడ్డెర సంఘం శివరాత్రి లక్ష్మ ణ్ అధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.తెల్లదొరలకు వెన్నులో వణుకు పుట్టించారని కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు నర్సయ్య గుర్తు చేశారు.సైరా నర్సింహరెడ్డికి సైన్యాధ్యక్షులుగా పనిచేశారని బ్రిటిష్ వాళ్ళకు ఎదురుతిరిగి పని చేశారని అన్నారు.కార్యక్రమంలో సద్దిలక్ష్మారెడ్డి,గౌస్,శ్రీనివాస్‌రెడ్డి,సుడిదరాజెందర్,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



**తానూర్:**స్వతంత్ర సమయోధులు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు శనివారం మండల కేంద్రంలో వడ్డేర సంఘం గ్రామస్తులు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వడ్డె సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు పల్లపు రమేష్,మాట్లాడుతూ..మొదటి తరం స్వతంత్ర సమయోధుడిగా పేరుగాంచిన వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సైనిక అధ్యక్షుడిగా పని చేస్తూ,రైతులపై బ్రిటిష్ వారు విధించిన పనులకు వ్యతిరేకంగా 1845లో ఓబన్న నేతృత్వంలో ఉద్యమం కొనసాగింది.తొలి నుండి పేద రైతుల గ్రామస్తుల హక్కులను కాపాడడానికి వారికి న్యాయం చేమాలని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం అనేక పోరాటాలు చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పాపన్న, మండల అధ్యక్షుడు లక్ష్మ ణ్ ఉపాధ్యక్షుడు భీమ్ రావ్,శ్రీనివాస్,వడ్డె సంఘం నాయకులు గ్రామస్తులుపాల్గొన్నారు.

# బోల్తా పడిన ఆటో.. పలువురికి గాయాలు

**ప్రజాపక్షం/ఎడపల్లి :**ఓ ఆటో బోల్తా పడగా పలువురికి గాయాలైన ఘటన శనివారం ఎడపల్లి మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎడపల్లి నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న ఆటో ను డ్రైవర్ ఎండి సలీం ఖాన్ వేగంగా నడుపుతుండగా ఎంఎస్‌సిఫారం వద్ద ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న గణేష్, సంజయ్, రాహుల్, ముగ్గురి బిహారి కూలీలకు స్వల్ప గాయాలు అయ్యాయి. అదేవిధంగా బస్సు కోసం వేచి చూస్తున్న కోటగిరి మండలం హంగర్గకు చెందిన పి.కరుణ సైతం ఆటో బోల్తా కొట్టి ఢీకొనడంతో ఆమకు సైతం గాయాలు అయ్యాయి. వీరిని స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అతి వేగం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/కోటగిరి:**కోటగిరి మండలం సుద్దులం గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త జాదవ్ గజానన్ కుటుంబానికి కొనేరు చారిటబుల్ ట్రస్ట్ తరపున శనివారం ఆర్థిక సహాయం అందించారు. జాదవ్ గజానన్ కాన్సర్ వ్యాధితో బాదపడుతుండటంతో ఎత్తొండ గ్రామానికి చెందిన కొనేరు శశాంక్ రూ.20వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నవీన్, జగదీష్, రోషన్, శివ కుమార్, సాయిలు, నీలేష్, శ్రావణ్ పాల్గొన్నారు.

# నేతన్న పొదుపు ,భద్రత, భరోసా పథకాలు అమలు హర్షణీయం

✻ ముఖ్యమంత్రితో పాటుపలువురు నేతల చిత్రపటాలకు పాలాభిషేకం



**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్లప్రతినిధి:**తెలంగాణ ప్రభుత్వం చేనేత, పవర్‌లూం కార్మికుల సంక్షేమం కొరకు తెలంగాణ చేనేత అభయ హస్తంలో భాగంగా నేతన్న పొదుపు, నేతన్న భద్రతా, నేతన్న భరోసా పథకాలను అమలు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ సిరిసిల్ల పట్టణ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పాత బస్టాండ్‌లో నేతన్న చౌక్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకేమహేందర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే ఎన్నో పథకాలు అమలు చేస్తుందని దానిలో భాగంగా సిరిసిల్ల నేతన్నలకు మూడు పథకాలతో వారి కుటుంబాలలో వెలుగును నింపాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కామునివనిత, నర్సయ్య, నళిని కాంత్, అశోక్ పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడిగా కోల ఇంద్రకరణ్



**ప్రజాపక్షం/ఎడపల్లి;**భారతీయ జనతా పార్టీ ఎడపల్లి మండల అధ్యక్షులుగా పోచారం గ్రామానికి చెందిన కోల ఇంద్రకర ణ్‌ను కొనసాగిస్తున్నటుబిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి ఒక ప్రకటన లో తెలిపారు. ఆయన గతంలో కూడా పా ర్టీ మండల అధ్యక్షుడిగా కొనసాగిన విష యం తెలిసిందే. గత రెండు రోజుల క్రితం పార్టీ మండల అధ్యక్షుల ప్రక్షాళన లో భా గంగా కొన్ని మండలాలకు నూతన అధ్యక్షులను నియమించారు. ఎడపల్లి మండల అధ్యక్షులుగా ఇంద్రకరణ్ కొనసాగుతారని ప్రకటించారు.ఈ సందర్భంగా ఇం ద్రకరణ్ మాట్లాడుతూ.. పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో తనకు రెండవసారి మ ండల అధ్యక్ష పదవి ఇచ్చిందని, పార్టీ బ లోపేతానికి కృషి చేస్తానన్నారు. అదేవిధ ంగా ఎంపిధర్మపురి అర్వింద్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారికి కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధి యువతతోనే సాధ్యం..



**ప్రజాపక్షం/ముధోల్:**రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు యువత సన్నద్ధం కావాలని తీన్మార్ మల్లన్న టీమ్ జిల్లా అధ్యక్షుడు గైని సాయి మోహన్ అన్నారు.రాజకీయ ప్రలోభాల నాయకులకు లొంగకుండా,మహానీయులను,తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత అత్యధికంగా బరిలో నిలవాలని తీన్మార్ మల్లన్న దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు.గ్రామాల అభివృద్ధి యువతతోనే సాధ్యం అవుతుందని ప్రజలను చైతన్య పరిచినిత్యం ప్రజల్లో ఉండాలన్నారు.తెలంగాణా తొలి,మలిదశ ఉద్యమంఅనేది విద్యార్థి,నిరుద్యోగ యువతతోనే ఉప్పెనలా ఎగిసిపడి యావత్ తెలంగాణ సమాజాన్నే చైత న్యం చేసిన సందర్భాలు గుర్తు చేయాలన్నారు .ప్ర త్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో యువత పాత్ర అమోఘం,అద్భుతం అని గుర్తెరిగి తెలంగాణ మ హనీయుల ఉద్యమాన్ని, స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో అందరికి ఆదర్శంగా ఉం టూ, ఎలా ంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా,రాజకీ య పార్టీల నాయకులమాటలకు,వారిప్రలోభాలకులొంగకుండా,గ్రా మాల అభివృద్ధిలో యువత పాల్గొనేలాకృషిఉండాలనికో రారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మాజీ జిల్లా గ్రంథాలయ సంస్త ఛైర్మన్ మారా చంద్రమోహన్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి సమక్షంలో శనివారం సుబిరియల్ గ్రామంలో జక్కా లింగారెడ్డికి రూ. 60 వేలు, కోమన్పల్లి గ్రామంలోని గుండెటి సాయమ్మకు రూ. 13 వేలు, మంథని గ్రామంలో వంగా అభినయకు రూ. 28 వేలు, రాంపూర్ గ్రామంలో గంట గంగవ్వకు రూ. 56 వేలు, ఇస్సాపల్లి గ్రామంలో కె. గంగుబాయికి రూ. 32 వేలు, పిప్రి గ్రామంలో కోగుల్ ముత్యంరెడ్డికి రూ. 17 వేలు, బాధితుల ఇంటికి వెళ్ళి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మారా చంద్రమోహన్ మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించి ప్రభుత్వం ఎంతోమందికి ఆర్థికంగా చేదోడుగా నిలిచిందన్నారు. అర్హులైన వారందరికి సిఎంఆర్ఎఫ్‌తో పాటు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఇది ప్రజా ప్రభుత్వమని ఆయన అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ విఠం జీవన్, లావన్, బిసి సెల్ ఆర్మూర్ మండల అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ కటిక శ్రీనివాస్, చేపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, బద్దంబద్దం రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థికి గోల్డ్ మెడల్

**ప్రజాపక్షం/ఆర్మూర్ :**పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి చదువుతున్న ఎల్ సిద్దార్థ జనవరి 1వ తేదీన ఇండో నేపాల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 షాట్ పుట్‌లో గోల్డ్ మెడల్ సాధించాడు. దీనిలో భాగంగా శ్రీ భాషిత పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లిసుందర్‌మాట్లాడుతూఆటలలోకూడాప్రావీణ్యం చూపాలని ఆయన అన్నారు. దాని కోసం విద్యార్థుల ఫిజికల్ ఫిట్‌నెస్‌కోసంఆటలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గోల్డ్ మెడల్ సాధించిన ఎల్ సిద్దార్థని అభినందించారు. అంతేకాకుండా అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళిన పిఇటిలను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.